# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.12-05-2025** సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 09-05-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

1/39- ది.11-04-2025 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/40- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధిలో 17వ డివిజన్ నందు గల రివర్ ఫ్రంట్ పార్క్ కృష్ణా నది వెంబడి 1200 మీ. పొడవు కలిగి వున్నది. పార్క్ నకు ఉత్తరాన వాలుగా ఉన్న భాగము ఇసుకతో వుండటం వలన తరచూ వర్షాకాలంలో కోతకు గురి అవుతున్నది. అందువలన పార్కు తరుచు మరమత్తులకు గురి అవుతున్నది. కావున వాలు భాగమును బలపరచుట కొరకు గ్రావెల్ తో వాలు కట్టను ఏర్పాటు చేయుటకు సూచనలు ఇచ్చారు.

పైన పేర్కొనబడిన పని కొరకు ప్రతిపాదనను రూ.49.85 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of Sloped Bund (Reach-1) with Gravel formation at River Front Park in Circle-3 area. | 49.85 |

పైన పేర్కొనబడిన పనికిగాను అంచనా విలువ రూ.49.85 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.E3-PD-3(Parks)-107568/2025)

3/41- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 43వ డివిజన్ లో ఉన్న ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ నిర్మించవలసిందిగా పార్కులు మరియు వీధి దీపాల ప్రత్యేక కమిటి నందు ఆమోదం పొంది ఉన్నది.

పైన పేర్కొనబడిన వాటిలో BSNL ఆఫీసు పక్కన ఉన్న ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ప్రతిపాదనను రూ.49.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Compound Wall in various sites in 43rd Division in Circle - I Area. | 49.00 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.49.00 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-3(Parks)-107529/2025)

4/42- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 43వ డివిజన్ లో ఉన్న ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ నిర్మించవలసిందిగా పార్కులు మరియు వీధి దీపాల ప్రత్యేక కమిటి నందు ఆమోదం పొంది ఉన్నది.

పైన పేర్కొనబడిన వాటిలో BSNL ఆఫీసు పక్కన ఉన్న ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ప్రతిపాదనను రూ. 36.50 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Compound Wall in vacant site beside BSNL office in 43rd Division in Circle - I Area. | 36.50 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.36.50 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3 – PD-III (Parks) – 107529/2025)

5/43- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధిలో 11వ డివిజన్ నందు గల యలమంచిలి కుటుంబరావు రామానుజమ్మ పార్కు 0.50 ఎకరములో అభివృద్ధి చేయబడినది. ఈ పార్కు లోని వాకింగ్ ట్రాక్ తక్కువ వెడల్పు కలిగి వుండటం వలన వాకర్స్ కి ఇబ్బందిగా వున్నది మరియు పార్కు లోతట్టులో వుండటం వలన వర్షాకాలములో తరుచూ నీరు నిలిచి మొక్కలు పాడైపోతున్నవి. కావున పార్కును అభివృద్ధి చేయుట కొరకు రూ.30.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Renovation of Yalamanchili Kutumba Rao Park in 11th Division in Circle-3 area. | 30.00 |

పైన పేర్కొనబడిన పనికిగాను అంచనా విలువ రూ.30.00 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.E3 – PD-III (Parks) – 106855/2025)

6/44- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధిలో 18వ డివిజన్ లో గల బందర్ కాలువ సమీపమున ఉన్న జాతీయ రహదారి పక్కన ప్రహరీ గోడ నిర్మించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ఆదేశించడమైనది.

పైన పేర్కొనబడిన ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ప్రతిపాదనను రూ.49.89 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing compound wall from Buddha wheel to Masjid in place of old damaged wall from varadhi to Masjid along National Highway in Circle 3 area. | 49.89 |

పైన పేర్కొన బడినపనికి గాను అంచనా విలువ రూ.49.89 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3 – PD-III (Parks) – 107720/2025)

7/45- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఉద్యానవన శాఖ నందు APCOS వర్కరుగా పని చేయుచున్న, శ్రీ రత్నం కుమార్ (Late) H/o. శ్రీమతి రత్నం ఉమ, APCOS ID: 105122313, CFMS ID: 1002118834, ది.04-01-2025 న మరణించినారు.

శ్రీ రత్నం కుమార్ (Late) గారి భార్య శ్రీమతి రత్నం ఉమ తన భర్త మరణించినందున, ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/- లు మరియు APCOS ద్వారా ఉద్యోగము కల్పించవలసినదిగా కోరినారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 of FINANCE (HR.I-Plg.& Policy) Department, Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కరు మరణించిన యెడల రూ.2,00,000/- లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/- లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) చెల్లించుటకు గాను స్టాండింగ్ కమిటీ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-104278/2025)

8/46- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 41వ డివిజన్ దర్గా ప్లాట్ నందు గల రోడ్లను రబ్బీష్ మరియు GSB తో లెవెలింగ్ చేయుటకు గౌరవ 41వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు.

కావున సదరు ప్రతిపాదన మేరకు పైన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.36,50,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ దర్గా ప్లాట్ నందు గల క్రాస్ రోడ్లను రబ్బీష్ మరియు GSB తో లెవెలింగ్ చేయుట.<br>రోడ్డు పొడవు: 1435.00 Mt. | 36.50 |
| | మొత్తము = | 36.50 |

అంచనా విలువ రూ.36,50,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు మరియు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-106729/25)

9/47- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 43వ డివిజన్ ప్రజాశక్తినగర్ నందు గల కచ్చా రోడ్లను CC రోడ్లు మరియు డ్రెయిన్లు నిర్మించవలసినదిగా గౌరవ సభ్యులు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు తేది.06-01-2025న గౌరవ కార్పొరేటర్ గారు ప్రతిపాదించియున్నారు.

కావున సదరు ప్రతిపాదన మేరకు పైన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.32,00,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ లో ప్రజాశక్తినగర్ నందు గల కచ్చా రోడ్లను CC రోడ్లుగా మరియు డ్రైన్లు నిర్మించుట.<br>CC రోడ్డు & డ్రెయిన్ పొడవు: 295.00 Mt. | 32.00 |
| | మొత్తము = | 32.00 |

అంచనా విలువ రూ.32,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు మరియు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-106730/25)

10/48- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 43వ డివిజన్ కార్పోరేటర్ గారి ఆదేశాల మేరకు VMC కళ్యాణమండపము వద్ద BT రోడ్లు నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.25,00,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ లో VMC కళ్యాణమండపము వద్ద రోడ్లను BT రోడ్లుగా నిర్మించుట.<br>BT రోడ్డు పొడవు: 295.00 Mt.<br>వెడల్పు: 4.50 Mt. | 25.00 |
| | మొత్తము = | 25.00 |

పైన తెలిపిన పనికి అంచనా విలువ రూ.25,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు మరియు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-106731/25)

11/49- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 43వ డివిజన్ లో ఊర్మిళా నగర్ లోని కనకదుర్గ రెడ్డి కాలనీ నందు గల CC రోడ్డు నిర్మించవలసినదిగా రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు తేది.06-01-2025న గౌరవ కార్పొరేటర్ గారు ప్రతిపాదించియున్నారు.

కావున సదరు ప్రతిపాదన మేరకు పైన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.23,07,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ ఊర్మిళా నగర్ లోని కనకదుర్గ రెడ్డి కాలనీ నందు గల CC రోడ్డు నిర్మించుట.<br>CC రోడ్డు & డ్రెయిన్ పొడవు: 110.00 Mt.<br>వెడల్పు: 5.00 Mt. | 23.07 |
| | మొత్తము = | 23.07 |

పైన తెలిపిన పనికి అంచనా విలువ రూ.23,07,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు మరియు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-106728/25)

12/50- శ్రీమతి బుద్ధవరపు పరమేశ్వరి గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ బుద్ధవరపు శ్రీనివాసరావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., కోడ్ నెం.6542 వారు విజయవాడ నగరపాలక సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-III సెక్షన్ నందు పని చేస్తూ ది:01-12-2024న మరణించినారని తన భర్త గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు శ్రీ బుద్ధవరపు శ్రీనివాసరావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., వారు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-III సెక్షన్ నందు పని చేస్తూ ది:01-12-2024న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, 2) ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ 3) నోటరీ అఫిడవిట్స్ మొదలగు సర్టిఫికెట్స్ అన్నీ శ్రీమతి బుద్ధవరపు పరమేశ్వరి గారు వారి అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees ది:25-11-1993నకు ముందు అపాయింట్ కాబడిన యెడల మరియు వారు సర్వీసులో ఉండి చనిపోయినచో దిగువ పేర్కొన్న మరణ లాభములు చెల్లించుటకు సదరు జి.ఓ.నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

| | | |
|---|---|---|
| మట్టిఖర్చులు | -- | రూ. 15,000/- |
| ఎక్స్ గ్రేషియా | -- | రూ.2,00,000/- |

సదరు మరణించిన ఉద్యోగి ది:24-02-1989న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది (అనగా ది:25-11-1993కు పూర్వము) కావున సదరు జి.ఓ. ప్రకారము పైన తెలిపిన మరణ లాభములు మరణించిన బుద్ధవరపు శ్రీనివాసరావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ భార్య అయిన శ్రీమతి బుద్ధవరపు పరమేశ్వరి గారికి చెల్లించుటకుగాను పరిశీలనార్ధము ఉంచడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/-లు మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/-లు వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) లేటు బుద్ధవరపు శ్రీనివాసరావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ వారి భార్యయైన శ్రీమతి బుద్ధవరపు పరమేశ్వరి గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-103751/2025 -- E.No.84259)

13/51- శ్రీమతి చుక్క విజయకుమారి గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ చుక్క బాపయ్య గారు విజయవాడ నగరపాలక సంస్థలోని హెల్త్ సెక్షన్ నందు టైమ్ స్కేల్ NMR గా (కోడ్ నెం.6707) పని చేస్తూ ది:14-08-2024న మరణించినారని తన భర్త గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీ చుక్క బాపయ్య, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., వారు హెల్త్ సెక్షన్ నందు పని చేస్తూ ది:14-08-2024న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, 2) ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ 3) కుటుంబ సభ్యుల నోటరీ అఫిడవిట్స్ మొదలగు సర్టిఫికెట్స్ అన్నీ శ్రీమతి చుక్క విజయకుమారి గారు వారి అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees ది:25-11-1993నకు ముందు అపాయింట్ కాబడిన యెడల మరియు వారు సర్వీసులో ఉండి చనిపోయినచో దిగువ పేర్కొన్న మరణ లాభములు చెల్లించుటకు సదరు జి.ఓ.నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

| | | |
|---|---|---|
| మట్టిఖర్చులు | -- | రూ. 15,000/- |
| ఎక్స్ గ్రేషియా | -- | రూ.2,00,000/- |

సదరు మరణించిన ఉద్యోగి ది:18-06-1993న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది (అనగా ది:25-11-1993కు

పూర్వము) కావున సదరు జి.ఓ. ప్రకారము పైన తెలిపిన మరణ లాభములు మరణించిన చుక్క బాపయ్య, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ భార్య అయిన శ్రీమతి చుక్క విజయకుమారి గారికి చెల్లించుటకుగాను పరిశీలనార్ధము ఉంచడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/-లు మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/-లు వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) లేటు చుక్క బాపయ్య, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ వారి భార్యయైన శ్రీమతి చుక్క విజయకుమారి గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-101220/2025 -- E.No.80472)

14/52- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు రక్షణ కేంద్రములు: 1) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రామరాజ్యనగర్, 2) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రాజీవ్ నగర్, మరియు 3) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ కృష్ణలంక ఏరియాల నందు మూడు మెటర్నిటీ సెంటర్లలో వైద్యసేవలు అందించుటకుగాను 14 మంది వైద్య సిబ్బందిని గత కొద్ది సంవత్సరములుగా కాంట్రాక్టు పద్ధతిపై నియమించి కొనసాగించుట జరుగుచున్నది. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం: SCR 232/2023-24 తేది: 01-02-2024 లో సదరు 14 మంది వైద్య సిబ్బందిని కాంట్రాక్టును ఒక సంవత్సరము కాలముపాటు అనగా ది.01-04-2024 to 31-03-2025 వరకు పొడిగించడం జరిగినది. సదరు కాంట్రాక్టు కాలము ది.31-03-2025 తో ముగియుచున్నది.

సదరు 14 మంది పారా మెడికల్ సిబ్బంది యొక్క సేవలు అవసరమైనందున, సీజనల్ వ్యాధులు, గర్భిణీల పరీక్షలు, ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స చేయుచున్నందున వారి యొక్క సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు పొడిగించవలసియున్నది. సదరు 14 మంది వైద్య సిబ్బందినకు చెల్లించుచున్న వేతనముల వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | పని చేయుచున్న సిబ్బంది | ప్రతి నెల వారికి చెల్లించు చున్న వేతనము రూ. | 12 నెలలకు అవసరమగు వ్యయం రూ. |
|---|---|---|---|---|
| 1 | డెంటల్ అసిస్టెంట్ సర్జన్ | 3 | 35,000 | 35,000 X 3 X 12 = 12,60,000 |
| 2 | స్టాఫ్ నర్సులు | 3 | 25,000 | 25,000 X 3 X 12 = 9,00,000 |
| 3 | హెల్త్ అసిస్టెంట్స్ | 2 | 15,000 | 15,000 X 2 X 12 = 3,60,000 |
| 4 | ల్యాబ్ టెక్నిషియన్ | 2 | 25,000 | 25,000 X 2 X 12 = 6,00,000 |
| 5 | ఆయాలు | 1 | 15,000 | 15,000 X 1 X 12 = 1,80,000 |
| 6 | ల్యాబ్ అటెండెంట్స్ | 3 | 20,000 | 20,000 X 3 X 12 = 7,20,000 |
| మొత్తము | | 14 | | రూ.40,20,000/-లు |

కావున, ప్రస్తుతము పని చేయుచున్న 14 మంది మెడికల్ సిబ్బంది యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు మరియొక సంవత్సరము పాటు పొడిగించుటకు మరియు వారికి వేతనములు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను సంవత్సరమునకు అగు వ్యయం రూ.40,20,000/-లను 2025-2026

సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింద చూపబడిన రూ.95,00,000/- (తొంబై ఐదు లక్షల రూపాయలు) (210-10-11) ప్రొవిజన్ నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్ 1-108726/2017)

15/53- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న ఆయుర్వేదిక్ మరియు యునానీ ఆసుపత్రుల యందు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు గాను 10 మంది డాక్టర్లను నియమించుకుని గత కొన్ని సంవత్సరములుగా వారి వైద్య సేవలు కొనసాగించబడుచున్నవి. ఇంతకు పూర్వము స్థాయి సంఘము వారి తీర్మానము నెం.233/2023-2024, Dt.01-02-2024 ప్రకారము సదరు కాంట్రాక్ట్ డాక్టర్ ల కాలపరిమితిని ఒక సంవత్సరము కాలము పాటు అనగా ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు పొడిగించడం జరిగినది. సదరు కాంట్రాక్టు కాల పరిమితి ది.31-03-2025తో ముగియుచున్నది.

సదరు 10 మంది కాంట్రాక్టు డాక్టర్ల యొక్క వైద్య సేవలు అవసరమైనందున, సీజనల్ వ్యాధులు, గర్భిణీల పరీక్షలు, ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స చేయుచున్నందున వారి యొక్క సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు పొడిగించవలసియున్నది. సదరు 10 మంది కాంట్రాక్ట్ డాక్టర్ లకు చెల్లించుచున్న వేతనములు ఈ దిగువున పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | మొత్తము పనిచేయు సిబ్బంది గత స్థాయీ సంఘము వారు ఆమోదించినారు | ప్రతి నెల వారికి చెల్లించుచున్న వేతనము రూ. | 12 నెలలకు అవసరమగు వ్యయము రూ. |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 10 | 37,100/- | 10 x 37,100 x 12 = 44,52,000/- |
| మొత్తము | | 10 | | 44,52,000/- |

కావున, ప్రస్తుతము పనిచేయుచున్న 10 మంది కాంట్రాక్టు డాక్టర్లు ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు మరియొక సంవత్సరము పాటు పొడిగించుటకు మరియు వారికి వేతనములు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను సంవత్సరమునకు అగు వ్యయము సుమారు రూ.44,52,000/-లను 2025-2026 సంవత్సరము బడ్జెట్లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింది చూపబడిన రూ.95,00,000/- (210-10-11) ప్రొవిజను నుండి చెల్లించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్నఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్1-157960/2016)

16/54- విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తము 90 శాశ్వత డ్రైవర్ పోస్టులు మంజూరు కాబడి యున్నవి. RPS-2022 ప్రకారము డ్రైవర్ (లైట్ వెహికల్) Scale of Pay 23780-76730. ప్రస్తుతము 78 డ్రైవర్ పోస్టులు ఖాళీలు కలవు.

గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.565 GA (Services-B) Department, తేది.24-10-1992 ద్వారా ఇవ్వబడిన ఆంధ్రప్రదేశ్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ రూల్స్ మరియు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.965 GA (SER.B) Department, తేది.21-10-1995 ద్వారా ఇవ్వబడిన ఆంధ్రప్రదేశ్ జనరల్ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారము లాస్ట్ గ్రేడ్ సర్వీస్ ఎంప్లాయిస్ లో అర్హత కలిగిన వ్యక్తులకు ప్రమోషన్ (ట్రాన్స్ఫర్ అఫ్ సర్వీస్) ద్వారా డ్రైవర్ పోస్టులను భర్తీ చేయుటకు అవకాశము కలదు. సదరు గవర్నమెంట్ వారి ఉత్తర్వుల ప్రకారము డ్రైవర్ పోస్టు (లైట్ వెహికల్) నకు కావలసిన అర్హతలు.

1) తెలుగు భాషను చదవడము మరియు వ్రాయగలిగి ఉండవలెను.

2) ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ ఆక్ట్ -1988 ననుసరించి సమర్థ అధికారి ద్వారా జారీ చేయబడిన ప్రస్తుత చెల్లుబాటు అగు Light Motor Vehicle License కలిగి ఉండవలెను మరియు మూడు సంవత్సరముల ఆచరణాత్మక అనుభవం కలిగి ఉండవలెను.

3) ఆంధ్రప్రదేశ్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ రూల్స్ రూల్ నెం:7 ప్రకారము ఏ ఉద్యోగి అయిన తాను నియమించబడిన కేడరులో కనీసము మూడు సంవత్సరముల సర్వీసు పుర్తి అయినవారు మాత్రమే ప్రమోషను పొందుటకు అర్హులు.

మరియు పదోన్నతులలో గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.5, ది.14-12-2003 ప్రకారము (ROR) Rule of Reservation SC@15%, ST@ 6% and PHC @ 4% పాటించవలసివున్నది.

కావున, ఖాళీగా ఉన్న 78 డ్రైవర్ పోస్టులను అర్హత కలిగిన లాస్ట్ గ్రేడ్ సర్వీస్ ఎంప్లాయిస్ నుండి భర్తీ చేయుటకు గాను 28 మందితో కూడిన సీనియారిటీ జాబితా ఈ దిగువ చూపడమైనది.

| SL No. | Code No. | Name of the Employee (Sarvasree) | Desig nation | Date of Birth | Date of Joining into Service | Type of License Heavy / Light Vehicle | Caste | Whether any charges are pending | Present place of Working | Re mar ks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2616 | Ranimekala Narasimha Rao | Cleaner | 01.07.1964 | 22. 11.1984 | Light Motor Vehicle Non Transport | Uppara BC-D | No | Vehicle Depot | Eligi ble |
| 2 | 3692 | Gandikota Srinvas | Cleaner | 01.07.1963 | 24.12.1987 | 8th Class Light Motor Vehicle Heavy Vehicle | Upara BC-D | No | Vehicle Depot | Eligi ble |
| 3 | 3275 | G.Suleman Raju | Bill Collector | 01.07.1968 | 19.12.1988 | Light Motor Vehicle Heavy Vehicle | Uppara BC-D | No | Vehicle Depot | Eligi ble |
| 4 | 4096 | K.Durga Rao | Bill Collector | 01.07.1969 | 24.04.1989 | SSC Light Motor Vehicle Non Transport, Heavy Vehicles | Upara BC-D | No | Revenue Section | Eligi ble |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 4600 | Jalasutram Siva Shankar | P.H. Worker | 01.07.1973 | 01.04.1992 | Light Motor Vehicle Heavy Vehicle | Uppara BC-D | No | Vehicle Depot | Eligible |
| 6 | 4710 | Gurram Veeraju | Cleaner | 01.07.1967 | 19.06.1992 | Light Motor Vehicle Heavy Vehicle | Uppara BC-D | No | Vehicle Depot | Eligible |
| 7 | 4717 | Janamala Lakshmana Rao | Cleaner | 30.01.1973 | 17.06.1992 | 5th Class Light Motor Vehicle Non Transport | Mala SC | No | Vehicle Depot | Eligible |
| 8 | 5038 | Kalavakollu Jamalaiah | P.H. Worker | 01.07.1974 | 06.01.1994 | Light Motor Vehicle Heavy Vehicle | Uppara BC-D | No | Vehicle Depot | Eligible |
| 9 | 5405 | Kasimkota Prasad | P.H. Worker | 01.01.1976 | 02.03.1998 | Light Motor Vehicle Heavy Vehicle | Relli SC | No | Vehicle Depot | Eligible |
| 10 | 5478 | Kagga Murali | Cleaner | 21.04.1968 | 03.10.1998 | Light Motor Vehicle Non Transport | Sagara Uppara BC-D | No | Vehicle Depot | Eligible |
| 11 | 6054 | Tadisetty Yedukondalu | P.H. Worker | 01.07.1977 | 17.09.2003 | Light Motor Vehicle Heavy Vehicle | Uppara BC-D | No | Vehicle Depot | Eligible |
| 12 | 5907 | Shaik Abdul Basha | Cleaner | 01.01.2002 | 01.01.2004 | 10th Fail Light Motor Vehicle Non Transport | Muslim OC | No | Vehicle Depot | Eligible |
| 13 | 6138 | Velpuri Chennakesavulu | P.H. Worker | 01.07.1978 | 02.08.2004 | Light Motor Vehicle Non Transport | Uppara BC-D | No | Vehicle Depot | Eligible |
| 14 | 6431 | Nakka Jamalaiah | S.M | 14.07.1977 | 08.06.2009 | SSC Light Motor Vehicle Heavy Motor Vehicle Transport | Upara BC-D | No | PH Section | Eligible |
| 15 | 6449 | T.Venkateswara Rao | RGM | 06.05.1983 | 07.08.2009 | Light Motor Vehicle Non Transport | OC Kapu | No | Special Cell | Eligible |
| 16 | 6457 | Komara Durgesh | P.H. Worker | 14.08.1990 | 08.10.2009 | Degree B.Com Light Motor Vehicle Non Transport | Relli SC | No | Vehicle Depot | Eligible |
| 17 | 6738 | G.Satish Babu | Office Subordinate | 11.05.1983 | 12.05.2010 | Light Motor Vehicle Heavy Motor Vehicle | Mala SC | No | BR Ambedkar Statue | Eligible |
| 18 | 7085 | Shaik Abdul Rasheed | P.H.Worker | 07.06.1982 | 08.11.2012 | MBA, LLB Light Motor Vehicle Non Transport | Muslim OC | No | C Section | Eligible |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 19 | 7146 | D.Jaswanth Kumar | Watchman | 03.01.1994 | 13.05.2013 | Light Motor Vehicle Non Transport | SC Madiga | No | Sports Cell | Eligible |
| 20 | 7200 | Dupati Yoburaju | P.H.Worker | 06.08.1990 | 10.06.2014 | Intermediate Light Motor Vehicle Non Transport | Madiga SC | No | Vehicle Depot | Eligible |
| 21 | 7281 | K.Samuel | Office Subordinate | 02.06.1989 | 21.12.2015 | SSC , Light Motor Vehicle Non Transport | Upara BC-D | No | C-Section | Eligible |
| 22 | 7289 | D Hanumantha Rao | Gardener | 10.08.1980 | 07.01.2016 | 10th pass, Light Motor Vehicle Heavy License | Uppara BC-D | No | Legal Cell | Eligible |
| 23 | 7316 | Y Sai Kumar | Gardener | 27.02.1991 | 21.05.2016 | Light Motor Vehicle | BC-B | No | ADH | Eligible |
| 24 | 7514 | M.Durga Prasad | Watchman | 30.10.1999 | 29.03.2018 | 8th Class, Light Motor Vehicle Non Transport | SC Madiga | No | PRO Section | Eligible |
| 25 | 7515 | Madugula Sai Kumar | Watchman | 15.06.1996 | 31.03.2018 | SSC , Light Motor Vehicle Non Transport | Relli SC | No | EOA chamber | Eligible |
| 26 | 7524 | Kagga Venkat Sai | Watchman | 14.06.1999 | 31.03.2018 | Degree BA, Light Motor Vehicle Non Transport | Uppara BC-D | No | AC(P) | Eligible |
| 27 | 7650 | Abdul Subhani | Office Subordinate | 11.04.1997 | 19.11.2020 | Light Motor Vehicle Non Transport | OC-Muslim | No | AC(G) | Eligible |
| 28 | 7689 | Thota Kumara samy | Watchman | 14.08.1993 | 23.08.2021 | Degree B.Com, Light Motor Vehicle Non Transport | Kapu OC | No | Special Cell | Eligible |

కావున, ప్రస్తుతము ఖాళీగా ఉన్న 78 డ్రైవర్ పోస్టులను (లైట్ వెహికల్) (ROR) Rule of Reservation అనుసరించి Roaster Point ఆధారముగా భర్తీ చేయుటకుగాను పైన చూపబడిన 28 మందితో కూడిన ప్యానల్ లిస్టును ఆమోదించవలసినదిగా కోరుచూ స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F13-112568/2024)

17/55- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు గవర్నమెంట్ వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం ది.31.03.2025 వరకు పరిపాలనా ఆమోదము పొందిన రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై మరియు ఇతర పనులు పూర్తికాబడుటకు, వివిధ గవర్నమెంట్ ప్రోగ్రాములకు, నిర్వహణ చేపట్టబడిన అత్యవసరమైన 288 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 288 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E11-107646/2025)

18/56- విజయవాడ నగరపాలక సంస్థ 33వ డివిజన్GS రాజు రోడ్ కమ్యూనిటీ హాల్ నుండి ప్రాతినిద్య లేఖలో పురోహితుల భవనము 2010లో నిర్మించబడినది కార్యక్రమానికి నిర్వహించడానికి బ్రహ్మణ పూజారులకు ఇవ్వబడిందని తెలియచేయడమైనది. చాలా మంది బ్రాహ్మణులు స్థానికంగా నివసిస్తున్నారు మరియు వారి కోసం హెూమం కార్యక్రమాన్ని క్రమం తప్పకుండ నిర్వహిస్తారు. వర్షాకాలంలో హెూమం నిర్వహించడానికి చాలా కష్టంగా ఉన్నది. అందువల్ల స్లాబ్ ను విస్తరించి, మెట్లు దగ్గర స్టేర్ కేసు మరియు మరుగుదొడ్లను నిర్మించాలని వారు అభ్యర్థించారు.

అందువలన గ్రౌండ్ ఫ్లోర్ పెంచుటకు మరియు మరుగు దొడ్లు నిర్మించుటకు అంచనా వేసి, సదరు పనికి గాను SSR 2024-25 ప్రకారము అంచనా తయారు చేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of extension of slab,toilets at Ground floor in Purohitulu Bhavan at GS Raju Road in Satyanarayanapuram 33rdDivision. | 29.68 |

వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటివారిఆమోదమునకుఉంచటమైనది.
(Rc.E11-107797/2025)

19/57- విజయవాడ నగరపాలక సంస్థ 33వ డివిజన్ GS రాజు రోడ్ కమ్యూనిటీ హాల్ నుండి ప్రాతినిద్య లేఖలో పురోహితుల భవనము 2010లో నిర్మించబడినది కార్యక్రమానికి నిర్వహించడానికి బ్రహ్మణ పూజారులకు ఇవ్వబడిందని తెలియచేయడమైనది. చాలా మంది బ్రాహ్మణులు స్థానికంగా నివసిస్తున్నారు మరియు వారి కోసం హెూమం కార్యక్రమాన్ని క్రమం తప్పకుండ నిర్వహిస్తారు. వర్షాకాలంలో హెూమం నిర్వహించడానికి చాలా కష్టంగా ఉన్నది. అందువల్ల మొధటి అంతస్తుకు GI షెడ్డు ను నిర్మించాలని వారు అభ్యర్థించారు.

అందువలన మొదటి అంతస్తు నిర్మించుటకు అంచనా వేసి, సదరు పనికి గాను SSR 2024-25 ప్రకారము అంచనా తయారు చేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing GI Roofing Shed 1stFloor in Purohitulu Bhavan at GS Raju road in Satyanarayanapuram 33rdDivision. | 28.80 |

వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటివారిఆమోదమునకుఉంచటమైనది.
(Rc.E11-107801/2025)

20/58- విజయవాడ నగరపాలక సంస్థ 33వ డివిజన్ నందు గల సత్యనారాయణపురంలోని డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ఒక ముఖ్యమైన ప్రజా మౌలిక సదుపాయాల ఆస్తి అని, ప్రస్తుతం కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల ప్రాంగణం అసురక్షితంగా ఉంది. దీని ఫలితంగా అనధికారిక యాక్సెస్, ఆస్తులకు నష్టం మరియు సంభావ్య భద్రతా ప్రమాదాలు సంభవిస్తాయి,సౌకర్యం యొక్క రక్షణ

మరియు కార్యాచరణ సమగ్రతను నిర్ధారించడానికి. ఉన్నత అధికారం వెంటనే అంచనాను తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు.

అందువలన, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, పార్కు రోడ్డు ఇరువైపులా పేవర్ బ్లాక్స్ వేయుటకు అంచనా వేసి, సదరు పనికి గాను SSR 2024-25 ప్రకారము అంచనా తయారు చేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of toilets ,Compoundwall atDp station and providing paver blocks both side of park road at satyanarayapuram in 33rd Division Works Division-II. | 44.09 |

వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచటమైనది.
(Rc.E11-107795/2025)

21/59- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ రామానగర్ ELSR నుండి బయో-మెథనైషన్ రోడ్డు వరకు గల మట్టి రోడ్డు బుడమేరు వరద వలన గుంతలు పడి పాడైనందున ,సదరు ఈ రోడ్డు నందు వాంబే కాలనీ నుండి సింగ్ నగర్ మరియు విజయవాడ సిటీ లోనికి వెళ్ళుటకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు, అచ్చట ప్రజల అభ్యర్ధన మరియు కమీషనర్ గారి ఆదేశాల మేరకు సదరు రోడ్డును అభివృద్ధి పరచవలసియున్నది. కావున ఈ రోడ్డును బి.టి. రోడ్డుగా అభివృద్ధి చేయుటకు రూ.44.62 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process to Singh nagar STP Road from Ramanagar ELSR to Bio-methanation Plant Road in 59th division (Reach-1). | 44.62 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-107804/2025)

22/60- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ బయో-మెథనైషన్ రోడ్డు నుండి వాంబే కాలనీ G-బ్లాక్ రోడ్డు వరకు గల మట్టి రోడ్డు బుడమేరు వరద వలన గుంతలుపడి పాడై నందున, సదరు ఈ రోడ్డు నందు వాంబే కాలనీ నుండి సింగ్ నగర్ మరియు విజయవాడ సిటీ లోనికి వెళ్ళుటకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు, అచ్చట ప్రజల అభ్యర్ధన మరియు కమీషనర్ గారి ఆదేశాల మేరకు సదరు రోడ్డును అభివృద్ధి పరచవలసియున్నది . కావున ఈ రోడ్డును బి.టి. రోడ్డుగా అభివృద్ధి చేయుటకు రూ.46.64 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process to Singh nagar STP Road from Bio-methanation Plant Road to Vambay colony G-Block road in 59th Division (Reach-2). | 46.64 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-107805/2025)

23/61- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58 వ డివిజన్ నందలి వై.వి.రావు ఎస్టేట్ మెయిన్ రోడ్డు అనగా ఐ.ఆర్.ఆర్ జక్కంపూడి రోడ్డు నుండి 10 వ క్రాస్ రోడ్డు వరకు గల మట్టి రోడ్డు బుడమేరు వరద వలన గుంతలుపడి పాడై నందున ,సదరు ఈ రోడ్డు నందు నివసించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు, అచ్చట ప్రజల అభ్యర్ధన మరియు కమీషనర్ గారి ఆదేశాల మేరకు సదరు రోడ్డు ను అభివృద్ధి పరచవలసియున్నది . కావున ఈ రోడ్డు ను తారు రోడ్డు గా అభివృద్ధి చేయుటకు రూ .49.79 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT Road with Hot mix process to YV Rao Estate Main Road in 58th division. (Reach-1) | 49.79 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-107618/2025)

24/62- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58 వ డివిజన్ నందలి వై.వి.రావు ఎస్టేట్ క్రాస్ రోడ్డు అనగా మెయిన్ రోడ్డు నుండి నందమూరి నగర్ ట్యాంక్ వరకు గల మట్టి రోడ్డు బుడమేరు వరద వలన గుంతలుపడి పాడై నందున ,సదరు ఈ రోడ్డు నందు నివసించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు, అచ్చట ప్రజల అభ్యర్ధన మరియు కమీషనర్ గారి ఆదేశాల మేరకు సదరు రోడ్డు ను అభివృద్ధి పరచవలసియున్నది . కావున ఈ రోడ్డు ను తారు రోడ్డు గా అభివృద్ధి చేయుటకు రూ .45.10 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process to Connecting road from Y.V.Rao Estate main road to Nandamuri nagar ELSR Road in 58th Division (Reach-2). | 45.10 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-107619/2025)

25/63- విజయవాడ నగరపాలక సంస్థ 58వ డివిజన్ నందు గల ఆంధ్ర ప్రభ కాలనీ రిజర్వాయరు కు కర్ణాటక బిల్డింగ్ నుండి పైపుల రోడ్ జంక్షన్ మీదుగా ఆంధ్ర ప్రభ కాలనీ వరుకు1010 మీటర్లు పొడువునా 400 ఎంఎం డయా డి ఐ వాటర్ సప్లై పంపింగ్ మెయిన్ కలదు. దాని పొడవు హెచ్చుగా వుండుట వలన రిజర్వాయరు నిండుటకు ఎక్కువ సమయము పట్టుచున్నది. ప్రస్తుతము సాంకేతికముగా పొడవును 375 మీటర్లు తగ్గింపు వలన సదరు ఆంధ్ర ప్రభ కాలనీ రిజర్వాయరు త్వరితముగా నిండి అచట వున్న ప్రజలకు సమృద్ధిగా మంచినీరు ఇచ్చుటకు అవకాశము వున్నది మరియు దూర ప్రాంతములో (టైయిల్ ఎండ్) గల రాజీవ్ నగర్, ఉడా కాలనీ, NSC బోస్ నగర్ రిజర్వాయర్లు హెచ్చుగా నిండుటకు అవకాశము కలదు కావున ప్రజలకు మంచి నీరు సరిపడగా సరఫరా చేయుటకు వీలుగా అంచనాలు తయారు చేయటమైనది.

అందువలన కొత్త పైపులు వేసి నీటి సరఫరా పంపింగ్ చేయవలసి ఉన్నందున, సదరు పనికి గాను SSR 2024-25 ప్రకారము అంచనా ఖర్చు తయారు చేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Realignment of 400mm Dia water supply pumping main with 400mm Dia DI K9 Pipe Line from Katta at Opp Karnataka Building to Andhra Prabha Colony ELSR in 58th Division Works Division-II area | 49.89 |

వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటివారిఆమోదమునకుఉంచటమైనది.
(Rc.E11-107616/2025)

26/64- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ నందు, శ్రీ కృష్ణ నగర్ ,CVR ఫ్లై ఓవర్ క్రింద ఉన్న ఎక్స్టెన్షన్ ఏరియా నందు ఇటీవల చిన్న స్థాయి పరిశ్రమలు అభివృద్ధి అవుతున్నందున సదరు పరిశ్రమలకు సంబంధించిన వారు సదరు శ్రీ కృష్ణ నగర్ ఎక్స్టెన్షన్ ఏరియా అవుట వలన సదరు ప్రాంతంలో రోడ్డులు లేక వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజలు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోనవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.49.88 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Formation of roads with rubbish and WMM to Sri Krishna nagar main road and internal cross roads at CVR flyover down area in 57th Division | 49.88 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకుపరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-105032/2025)

27/65- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 64వ డివిజన్ నందు, కుందా వారి కండ్రిక నందు ఉన్న వాటర్ ట్యాంక్ కు మరియు ట్యాంక్ ప్రాంగణానికి ఎటువంటి కాంపౌండ్ వాల్ లేనందున సదరు స్థలం నందు అసాంఘిక పనులు చేస్తూ సదరు స్థలాన్ని ఆక్రమించు కొనుట వంటివి జరుగుతూ ఉన్నందున సదరు స్థలాన్ని ఆక్రమణల నుండి కాపాడుటకు కాంపౌండ్ వాల్ కట్టవలసినదిగా స్థానిక ప్రజలు కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.48.00 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Construction of Compound wall to the ELSR at Kundavari kandrika,64th division | 48.00 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-105031/2025)

28/66- శ్రీ గురిందపల్లి జోజి (లేటు) సర్కిల్–2 లోని ఉడా కాలనీ వాటర్ ట్యాంక్ నందువాచ్ మెన్ గా పని చేయుచూ ది.24.12.2024 వ తేదీన అనారోగ్య రీత్యా మరణించి నందున G.O.Ms.No.25, Dt.18.02.2019 ప్రకారం భార్య మరియు చట్టపరమైన వారసులైన శ్రీమతి గురిందపల్లి స్వర్ణలత గారికి రూ.2.00 లక్షలు ఎక్స్-గ్రేషియా ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E11-105694/2025)

29/67- శ్రీ ఈగల సుధాకర్ (లేటు) సర్కిల్–2 నకు వాచ్ మెన్గా పని చేయుచూ ది.12.03.2024 వ తేదీన అనారోగ్యరీత్యా మరణించినందున G.O.Ms.No.25, Dt.18.02.2019 ప్రకారం భార్య మరియు చట్టపరమైన వారసులైన శ్రీమతి ఈగల దుర్గా లక్ష్మి గారికి రూ.2.00 లక్షలు ఎక్స్-గ్రేషియా ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E11-100154/2024)

30/68- విజయవాడ నగరపాలక సంస్థ 28వ డివిజన్ భానునగర్ ప్రాంతంలో గల మంచి నీటి పైపు లైనులు 50 సంవత్సరాల క్రితం AC పైపులతో వేయడం వలన అవి పూర్తిగా పాడై లీకులు రావడం చేత చివరి ఇంటి వరకు నీరు సరిగ్గా అందటం లేదు అనే ఫిర్యాదులు తరచుగా వస్తుండటం వలన సదరు భానునగర్ ప్రాంతంలో గల AC పైపులను HDPE పైపులతో మార్చవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం భానునగర్ ప్రాంతంలో గల AC పైపులను HDPE పైపులతో మార్చుటకొరకురూ.39.87 లక్షలతో అంచనాలను తయారుచేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Replacement of existing age – old AC water supply pipe line with HDPE Water supply pipe line near Medical shop area internal roads at Bhanu nagar in 28th division. | 39.87 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-107730/2025)

31/69- విజయవాడ నగరపాలక సంస్థ 29వ డివిజన్ మధురానగర్ ప్రాంతంలో గల బావి రోడ్డు అవుట్ ఫాల్ డ్రెయిన్ పూర్తిగా కూలిపోవడం వలన చుట్టూ ఉన్న మట్టి నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం చేత రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారినందున రాత్రి వేళల్లో వాహనాలు నేరుగా వెళ్లి డ్రెయిన్ లో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సదరు బావి రోడ్డు అవుట్ ఫాల్ డ్రెయిన్ ను RCC డ్రెయిన్ గా పునః నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం బావి రోడ్డు అవుట్ ఫాల్ డ్రెయిన్ ను RCC డ్రెయిన్ గా పునః నిర్మించుట కొరకురూ.49.75 లక్షలతో అంచనాలను తయారుచేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Restoration of damaged outfall drain as RCC drain to Bavi road in Madhuranagar area, 29th division in Works Division-II. | 49.75 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-107718/2025)

32/70- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలోని లబ్బీపేట 1447 KL (ELSR) ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ -1 కు ప్రస్తుతము ఉన్న మెట్లు పూర్తిగా పాడైపోయి, మరమత్తులు చేయుటకు వీలు కానీ పరిస్థితిలో ఉన్నవి.

సదరు మెట్లు (staircase) పరిస్థితి ఉన్నత అధికారులు పరిశీలించి, నూతన మెట్లు (staircase) నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించినారు.

రిజర్వాయర్ శుభ్రపరుచుటకు మరియు నిర్వాహణ చేయుటకు మెట్లు (staircase) అత్యవసరము అయినందున మరియు ఉన్నత అధికారుల ఆదేశముల ప్రకారము నూతనముగా మెట్లు నిర్మించుటకు అంచనాలను 2024 -2025 SSR రేట్లతో తయారుచేయగా రూ. **29.90** లక్షలు వచ్చియున్నది.

| S. No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Construction of dog legged Staircase to Labbipeta 1477 kl ELSR-1 on M.G. Road in 24$^{th}$ division | 29.90 |
| Total | | 29.90 |

